# వివాహ రిసెప్షన్‌కు హాజరైన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, బ్యూరో, మేజర్‌న్యూస్ :** మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు మనుమడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు హాజరయ్యారు. ఆదివారం వెంకటాచలంలోని స్వర్ణ భారతి ట్రస్ట్ ఆవరణంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుగారిని కలిసిన కొద్దిసేపు ముచ్చటించారు. వేమిరెడ్డి దంపతుల వెంట దీప వెంకట్, కామినేని శ్రీనివాసరావు, ఇతర ముఖ్యులు ఉన్నారు.


నేటి దినపత్రిక


# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


# జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** బండారు ఈశ్వరమ్మ పొదుపు గ్రూప్ వారి సౌజన్యంతో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమం జాతీయ బీసీ సంక్షేమ సంఘం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యంలో వైవీఎంసీ హై స్కూల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాల శాఖ మంత్రి, నెల్లూరు ఎమ్మెల్యే పొంగూరు నారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యి విగ్రహావిష్కరణ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర ఇన్‌చార్జ్ మహిళా అధ్యక్షురాలు ఎలగాల నూకానమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విట్టపు లలితారాం యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్, మహిళా ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట జ్యోతి, మహిళా ఉప అధ్యక్షరాలు సోమా రాధ, నగర అధ్యక్షురాలు పెయ్యల అపర్ణ, పవన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నగరంలోని అన్ని పార్కులను

# అభివృద్ధి చేస్తాం..

- ప్రతి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తున్నాం
- ఉల్లాసంగా గడిపేందుకు పార్కులు అవసరం
- ప్రజల ఆరోగ్యంగా ఉంటే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నగరంలోని మూడు పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మంత్రి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని 5వ డివిజన్ పరిధిలోని ఎస్వీఆర్ పార్క్, 14వ డివిజన్‌లోని మా గుండు సుబ్రాంరెడ్డి ఉద్యానవనం, 16వ డివిజన్ రాంజీ నగర్‌లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.సూర్యతేజ, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు నగర పరిధిలోని 54 డివిజన్లలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని మౌలిక వసతులు కల్పించి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. జాకీర్ హుస్సేన్ నగర్ ఎస్వీఆర్ పార్క్‌లో నేడు 40లక్షలతో అదేవిధంగా ఏసీ నగర్ పార్కులో 30 లక్షలతో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ఇవన్నీ నెల రోజుల్లో పనులన్నీ పూర్తి అయ్యేవిధంగా అధికారులకు సైతం ఆదేశాలు జారీ చేశామని మున్సిపల్ పాఠశాలలో కూడా జిమెక్యుమెంట్, క్రీడా పరికరాలు ఏర్పాటుకు చీరలు చేపడుతున్నామని, ఇటీవల సంతపేట గుంటబడిని సందర్శించానని అక్కడ విశాలమైన ఆటస్థలం ఉందని అక్కడ క్రీడా పరికరాలు ఏర్పాటుకు అధికారులు ఆదేశించామని అన్నారు. 2014లో తాను మంత్రిగా ఉన్నప్పుడు

-మిగతా 2లో

# సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాళెం గ్రామం నందు 25లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల పనులకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీ జండాలు, ఎజెండాలు ఎన్నికలు పూర్తయిన తరువాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని తెలియజేశారు. అదేవిధంగా దేవరపాళెం గ్రామంలో మరికొన్ని సమస్యలుాదివారం గ్రామస్థులు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. వీలైనంత త్వరలో ఆ సమస్యలను పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఉపసర్పంచ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు నారాయణ రెడ్డి, కుర్రా పద్మాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అంకులు, సంజీవయ్య, వెంకటేష్, ఏడుకొండలు తదితరుల పాల్గొన్నారు.

# అట్టహసంగా.. నారాయణ స్పోర్ట్ మీట్





**నెల్లూరు, బ్యూరో, మేజర్‌న్యూస్ :** నారాయణ విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్ ఆదివారం స్థానిక నారాయణ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఆట్టహసంగా ప్రారంభమైంది. ఈ స్పోర్ట్స్ మీట్‌ను జిల్లా ఆడిట్ అధికారి మద్దూరి తిరుపతయ్య ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో వున్నా సృజనత్మక శక్తిని వెలికి తీస్తాయని అన్నారు. క్రీడలు పట్ల విద్యార్థులను వారి తల్లి తండ్రులు ప్రోత్సాహించాలని కోరారు. నారాయణ విద్యాసంస్థలు ఎంతో మేధావులను సమాజానికి అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు, బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం విద్యార్థులు జెండా వందనం, మార్చ్ ఫాస్ట్ లాంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి.

## నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతుల

# భారీ విరాళం



**నెల్లూరు, బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సీతారామపురం మండలంలోని శ్రీఇష్ట కామేశ్వరీదేవి సమేత ఘటిక సిద్ధేశ్వరస్వామి వారి ఆలయంలో నిత్యాన్నదానానికి రూ.5లక్షల విరాళం అందించారు. నెల్లూరు నగరంలోని వీపీఆర్ నివాసంలో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు చిన్నకాశయ్య, సుబ్బరాయుడు వేమిరెడ్డి దంపతులను శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతులు రూ.5లక్షల విరాళం అందజేశారు. ఏటా శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు వేమిరెడ్డి దంపతులు వసతులు కల్పిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం 2017లోనే వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వాటర్ ప్లాంట్ ఇప్పటికీ నిరంతరాయంగా పనిచేస్తోంది. ఈ సందర్భంగా వేమిరెడ్డి సహాయంపై అర్చకులు హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వేమిరెడ్డి దంపతులు సూచించారు.

▸ ఈతరంవారు రైలుకూత వినేనా..
▸ బడ్జెట్‌లో కేంద్రనిధులు నిల్

# నడికుడి-శ్రీకాళహస్తి రైలుపట్టాలెక్కేనా !

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాతోపాటు ప్రకాశం, గుంటూరు, చిత్తూరు తదితర మెట్ట జిల్లాలకు ఎంతో ప్రయోజకరమని భావిస్తున్న, ఆయా ప్రాంతాల ప్రజలను దశాబ్దాలతరబడి ఊరిస్తున్న నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పురోగతి ఎప్పటికి సాధిస్తుందో, ఈ రైలు పట్టాలెక్కేదెన్నటికో, ఈతరం వారు ఈమార్గంలో రైలుకూత వింటారోలేదో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కేంద్రంలో బడ్జెట్ ప్రవేశ పెట్టగా ఈ రైలు మార్గానికి నిధుల ఊసే లేదు. దాంతో అందరిలో నిరాశ చోటుచేసుకుంది. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం 2021నాటికే పూర్తయ్యేలా ప్రభుత్వాలు అప్పట్లో నిర్ణయించినా ఈ రైల్వేలైన్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగతుండడం, 2020-21 బడ్జెట్‌లో రాష్ట్ర వాటాగా నిధుల కేటాయింపు జరగలేదని ఈ విధంగా అభిప్రాయపడుతున్నారు. కాగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం ఈరైల్వేలైన్‌కు అత్యంత ఆశాజనకంగా 1501కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. 2022-23 ఆర్థికసంవత్సర కేంద్రబడ్జెట్‌లో 202కోట్ల రూపాయలు కేటాయించారు. 2024-25బడ్జెట్‌లో 450కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. తాజా బడ్జెట్‌లో మాత్రం కేంద్రం నిధులకేటాయింపు ఊసే లేదు. అయితే కేంద్రం నిధులు కేటాయిస్తున్నా సమవాటాగా రాష్ట్ర ప్రభుత్వం అంతేమొత్తం కేటాయించాల్సి ఉండగా గత ఐదేళ్ళ బడ్జెట్లు గమనించాక బడ్జెట్‌లో నిధులు కేటాయించనందున నిరాశగానే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సమయాల్లో మాత్రం ఈ లైల్వేలైన్‌కు అన్ని పార్టీల నాయకులు అనూహ్యంగా ప్రాధాన్యతా హామీలిస్తుంటారే తప్ప అనంతరం ఆ ధ్యాస ఉండడం లేదని కూడా పలువురు చర్చించుకుంటుంటారు. ఈతరంలో పెద్దవాళ్ళైతే తాము ఈమార్గంలో రైలును చూడబోమని అంటుంటారు. అయితే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బిజెపి, కూటమి ప్రభత్వాలు కావడంతో బడ్జెట్ అనగానే ఈదపా మరింత ప్రాధాన్యత లభిస్తుందేమో అంటూ కొండంత ఆశలు పెట్టుకోవడం, అనంతరం నిరాశచెందడం జరిగింది. అనాదిగా నెల్లూరు జిల్లాలో ముగ్గురు ఎంపిలుంటుండడం, ఇతర ప్రాంతాల్లో కూడా నెల్లూరీయులు ఎంపిలుగా, కేంద్రమంత్రిగా ఉండడం, వారు అనేక దపాలుగా హామీలివ్వడం, తమవంతుగా వారు గతంలో ప్రయత్నాలు చేసి ఉండడం తెల్సిందే. 2010 నుండి బడ్జెట్‌లో ఆశించిన మేరకు నిధులు కేటాయించనందున ఈరైల్వేలైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో కొంతవరకు వేగంగా పనులు జరుగుతుండగా నెల్లూరు జిల్లాలో భూసేకరణకు నిధులు కేటాయించలేదని, అరాకొరా పనులు మాత్రమే జరుగుతున్నందున రైల్వేలైన్ నిర్మాణం నిరాశాజనకంగా ఉందని పలువురు భావిస్తున్నారు. మెట్టప్రాంత ప్రజల 3దశాబ్దాలకలగా ఉన్న నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు నిధులు కేటాయించడం లేదంటూ ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీదర్ తరచూ ఆందోళనలు చేస్తుండడంతోపాటు రెండేళ్ళ క్రితం ఆమరణ నిరాహారదీక్ష కూడా చేపట్టగా అధికారులు తాత్కాలికంగా హామీలిచ్చి విరమింపజేశారు. కాగా ఈదపా అటు కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం రాగా ఇటు రాష్ట్రంలోకూడా ఎన్‌డిఏ కూటమి టీడీపీ, జనసేన, బీజేపీల ప్రభుత్వం ఏర్పాటైంది. దాంతో ఇకనైనా ఈప్రాంతప్రజల చిరకాలకోర్కె నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పురోగతి సాధించగలదని సర్వత్రా ఆశతో ఎదురు చూస్తున్నారు.

### ఆత్మకూరు ఆశలు తీరేదెన్నటికో..

నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గంపై ఆత్మకూరు ప్రాంతప్రజలు ఎంతో ఆశలు పెటుకున్నారు. మెట్టప్రాంతమైనందున రైలుమార్గంతో అభివృద్ధి జరుగతుందని ఈప్రాంత ప్రజల్లో గంపెడంత ఆశలున్నాయి. నాలుగు జిల్లాల మెట్టప్రాంతప్రజల ఆశావహవ ఈ రైలుమార్గం అంటుంటారు. ఈరైలుమార్గం ప్రతిపాదనలల్లో తొలిదశ 45.5కిలో మీటర్లు పిడుగురాళ్ళ, శావల్యాపురం, రెండోదశగా 41.95కిలోమీటర్లు గుండ్లకమ్మ-దర్శి, వెంకటగిరి-ఆల్తూరుపాడు, 3వదశగా 95.5 కిలోమీటర్లు దర్శిాకనిగిరి, ఆల్తూరుపాడు-వెంకటాపురం, 4వదశగా 126.16కిలోమీటర్లు కనిగిరి-ఓబులాయపల్లి-వెంకటాపురంలుగా నిర్ణయించి 160వంతెనలు, 28ఆర్‌వోబిలు, 144ఆర్‌యుబిలు, పిడుగురాళ్ళ, శావల్యాపురం, వినుకొండ, గుండ్లకమ్మ, వెంకటగిరి రైల్వేస్టేషన్లతోపాటు నూతనంగా నకిరేకల్లు, రొంపిచర్ల, వినుకొండ, దర్శి, పొదిలి, గౌటువారిపల్లి, కనిగిరి, బలిపల్లి, పామూరు, గోళ్ళవారిపల్లి, వింజమూరు, ఆత్మకూరు, ఓబులాయపల్లి, వెంకటాపురం, ఆదూరుపల్లి, రాపూరు, వెల్లంపల్లి, ఆల్తూరుపాడుల్లో స్టేషన్లు నిర్మించాల్సి ఉంది. గతంలో పనబాక లక్ష్మి కేంద్రమంత్రిగా, ఎంపిలుగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, చింతా మోహన్, గుంటూరు జిల్లాకు చెందిన ఎంపీలు ఈ రైలుమార్గం గురించి పలుదపాలు పార్లమెంటులో చర్చించారు. నిధులు కేటాయించాలని, త్వరితగతిన నడికుడి రైలుమార్గాన్ని పూర్తిచేయాలని కోరారు. తమవంతుగా యత్నించారు. బ్రిటిష్‌హయాంలోనే ఈరైలు మార్గం యోచన రాగా స్వాతంత్ర్యానంతరం తరచూ పాలకులు హామీలివ్వడంతోపాటు అనేక సర్వేలు నిర్వహించారు. గుంటూరు జిల్లా నడికుడి నుండి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి వరకు ఈరైలు మార్గం నిర్మిస్తే మెట్టప్రాంతాలైన కారంపూడి, వినుకొండ, కురిచేడు, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు, ఆత్మకూరు, పొదలకూరు, రాపూరు, డక్కిలి, వెంకటగిరి, తదితర ప్రాంతాల మీదుగా రైలుమార్గ నిర్మాణం బహుళప్రయోజనకరమని అందరూ భావిస్తుంటారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఈ రైలు మార్గంలో రైళ్ళ రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండబోదని, తిరుపతి, చెన్నైలకు రవాణా సౌకర్యవంతంగా, దూరం తగ్గడం జరుగుతుందని, ఈప్రాంతాల్లోని మిర్చి., వర్జీనియా పొగాకు, నిమ్మ తదితర ఉత్పత్తుల రవాణా సునాయాసంగా ఉంటుందని, తద్వారా గిట్టుబాటు ధరలు లభిస్తాయని అందరూ భావిస్తుంటారు. కానీ ఎన్ని రైల్వేబడ్జెట్లు వచ్చినా ఈరైలు మార్గానికి మోక్షం లభించడం లేదని, గత యుపీఏ ప్రభుత్వం బడ్జెట్‌లో రెండుదపాలు మొండిచేయి చూపిందని పలువురు విమర్శిస్తుండేవారు. కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50శాతం వంతున నిధులు వెచ్చించేలా నిర్ణయం కాగా ఆప్రకారం రెండు ప్రభుత్వాలు భూసేకరణకు, నిర్మాణపనులకు నిధులు సమకూర్చనందునే జాప్యం జరుగుతుందని సర్వత్రా భావిస్తున్నారు.



### మెట్టప్రాంతాలకు వరప్రాదం

నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం నిర్మించడం మెట్టప్రాంతాలకు వరంగా అందరూ భావిస్తుంటారు. 420కిలోమీటర్ల నిడివిగల ఈ రైలుమార్గం నిర్మిస్తే హైదరాబాదూచెన్నై, తిరుపతిల మధ్య దూరం బాగా తగ్గుతుంది. 1983లో రైల్వేశాఖ ఈరైలుమార్గం గురించి ప్రాధమిక సర్వే జరిపి 180కోట్ల రూపాయల వ్యయఅంచనా వేశారు. ఈ అంచనాలు ఏళ్ళు గడిచాక విపరీతంగా పెరిగి గత ఎన్నికలనాటికి 1314కోట్లకు పెరిగిగి నేడు 2298కోట్లకు చేరుకుంది. ప్రస్థుతమైతే ఇంకా జాప్యం జరిగితే మరింతగా పెరిగిందని చెబుతుంటారు. ఈరైలు మార్గం పూర్తయితే ఈప్రాంతంలో అభివృద్ధి జరుగతుందని, ఇతర ప్రాంతాలవారికి ప్రయాణభారం తగ్గుతుందని, ఈప్రాంత వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌకర్యం పెరుగుతుందని, ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావిస్తుంటారు. కానీ కేంద్రబడ్జెట్‌లో, ఈదపా నిధుల కేటాయింపు నిరాశ మిగల్చగా కేంద్రబడ్జెట్‌లో 2018-19లో 750కోట్లు, 2019-20లో 1198కోట్లు, 2020-21లో 1501 కోట్లు, 2023-24లో 220కోట్లు, గత బడ్జెపట్‌లో 450కోట్ల రూపాయలు కేటాయించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించనందున పురోగతి సాదించే పరిస్థితి లేదని అభిప్రాయ పడుతున్నారు. నెల్లూరు జిల్లాలో అన్ని సర్వేలు గత ప్రభుత్వ హయాంలో వేగవంతంగా నిర్వహించి అన్నీ సిద్ధం చేయగా నిధులులేనందున భూసేకరణ జరగలేదని భావిస్తున్నారు. ఇప్పటికైనా నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి నడికుడి రైలుమార్గం ఏర్పాటుకు తగినంతగా నిధులు రాబట్టి వేగవంతంగా పనులు పూర్తిచేయించి ఈ ప్రాంతాల ప్రజలకు రైలుయోగం కల్పించాలని కోరుతున్నారు. ఈ రైలుమార్గంపై ఎంతో ఆశలు పెటుకున్నారు. మరి రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంకేటాయించినంత నిధులు కేటాయించి రైలుమార్గం పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, మెట్టప్రాంతాల ప్రజల కలసాకారం చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

# ఆత్మకూరులో ప్రముఖ శైవక్షేత్రంగా కాశీవిశ్వేశ్వరాలయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో అత్యంతప్రసిద్ధి, స్థల మహత్యం, నిత్యం శివనామస్మరణం, దీపధూపనైవేద్యాలతో అలరారుతున్న శ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయం (శివాలయం) విశేషాదరణ పొందుతూ భక్తుల కొంగు బంగారంగా అలరారుతోంది. ఈనెల26వ తేదీన శివరాత్రి మహెూత్సవాలు, స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవాల నిర్వ హణకు సన్నాహాల్లో ఉన్నారు. కాశీవిశ్వేశ్వరుని పేరుతో ఈ శివాలయం ఉండగా ఇక్కడ ప్రధానఅర్చకులు కూడా బ్రహ్మశ్రీమేళ్ళ చెరువు శివకుమార్ శర్మ (శివయ్యస్వామి) శివునినామధ్యేయంతో ఉండడం, ఆయన అధ్యాత్మి కత, పౌరోహిత్యంలో సాటిలేనిమేటిగా ఉంటూ రాష్ట్ర అర్చకపురోహితసంఘ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ శివాలయంలో నిత్యం పూజలు, అర్చనలు, భక్తులకోలాహలం, ప్రత్యేకపూజలతో శివనామ స్మరణంతో మార్మోగుతుంటుంది. అపారఅనుభవం, అధ్యాత్మికచింతన, అపారపౌరోహిత్యసంపద కలిగిన శివయ్యస్వామి ఆధ్వర్యంలో ఆలయం భక్తులతో కళకళలాడుతూ శివరాత్రి, కార్తీకమాసం తదితర దినాల్లో వేలాది మంది భక్తులతో వేడుకలు నిర్వహిస్తూ కోలాహలంగా ఉంటోంది. ప్రతి నిత్యం స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేపూజలు, అభిషేకాలు, నైవేద్యాల సమర్పణం తదితర కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. గతంలో అధ్యాత్మి కవ్యక్తిగా ఉన్న పుల్లయ్యస్వామి ఆత్మకూరు చెరువుసమీపంలో స్థలమ హత్మ్యం ఉందని గ్రహించి చిన్నపాటి ఆశ్రమం ఏర్పాటు చేసుకొని ఉంటూ ఆస్థలాన్ని 1957లో రిజిస్టర్ చేయించి శివాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. నువ్వురుపాడుకు చెందిన చల్లాయానాదిరెడ్డి, ఆత్మకూరుకు చెందిన దోర్నాదుల చిన్నపెంచలరెడ్డి, చిన్నిశేషయ్య, శింగంశెట్టి వెంకట్రామ్ శెట్టి తదితరులు ప్రప్రధమంగా శివాలయం నిర్మాణానికి ఆర్థికసా మందించారు. అనంతరం పలువురు దాతలు భూరివిరాళాలివ్వగా శివాలయం నిర్మాణం జరిగింది. 1986లో స్వామివారి, అమ్మవార్ల నూతన విగ్రహాలు, నందీశ్వరుని విగ్రహ ప్రతిష్టలు జరిగాయి. అయితే ఆలయంలో నిత్య పూజలు స్థబ్ధతగా ఉండడంతో దువ్వూరుకు చెందిన మేళ్ళచెరువు శివకుమార్‌శర్మను ఈ ఆలయ ప్రధానఅర్చకులుగా రప్పించారు. నాటినుండి ఆలయంలో నిత్యధూపదీప నైవేద్యాలు, నిత్య పూజలు, అభిషేకాలు, తదితరాలతో ఆలయం భక్తుల విశేషాదరణ పొందసాగింది. సూర్య కిర ణాలు నిత్యం ఆలయంలో స్వామివారి విగ్రహంపై పడుతుండడం అత్యంత విశేషంగా భావిస్తుంటారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి-అరవిందమ్మలు తమవంతుగా ఆలయానికి విరాళం ఇవ్వడంతోపాటు అమెరికాలో ఉంటున్న తమ కుమార్తె, అల్లుడు మైథిలి, కార్తికేయరెడ్డిలు 10లక్షల రూపాయల విరాళం సమకూర్చి ఆలయ ప్రాంగణంలో కళ్యాణమండపం నిర్మించగా శివరాత్రి నాడు ఇదే మండ పంలో అత్యంత కోలాహలంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహి స్తుంటారు. రిటైర్డ్ ఎల్ఐసి ఆఫీసర్, అభిరామ్‌హాస్పిటల్ చైర్మెన్ కోడూరు నారాయణరెడ్డి, ఆయన సతీమణి, ప్రభుత్వ జూనియర్‌కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రస్తుత మున్సిపల్ కౌన్సిలర్ కౌసల్యమ్మల సహకారంతో శివాలయం ప్రాంగణంలో శ్రీషిరిడిసాయినాధుని మందిరం నిర్మించారు. అర్చకులు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో శివరాత్రి, విజయదశమి నవరా త్రులు, కార్తీకమాసపూజలు తదితర కార్యక్రమాలు, అయ్యప్పదీక్షా కార్యక్ర మాలు, ఇరుముడి కార్యక్రమాలు అత్యంత భక్తిప్రపత్తులతో వేడుకగా నిర్వ హిస్తుంటారు. ఆలయంలో విఘ్నేశ్వరుడు, శ్రీ కాశీవిశ్వేశ్వరుడు, శ్రీఅన్న పూర్ణాదేవి, నవగ్రహాలు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నాగేంద్రుడు, తదితర విగ్రహాలున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఒక రావిచెట్టు, ఒక వేపచెట్టు ఒకటిగా పుట్టి పెరుగుతుండడంతో ప్రతిఏటా ఈచెట్లకు అశ్వత్థనారాయణ కళ్యాణం నిర్వహిస్తుంటారు. ప్రతిసోమవారం ప్రత్యేకపూజలు, శుక్రవారం రాహువుకేతువు పూజలు, ఆశ్వయుజ, కార్తీకమాసాల్లో అమ్మవారికి చండీ పారాయణం, చండీహెూమాలు, మహాకుంకుమార్చన, మహన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు నిర్వహిస్తుంటామని, 27కేజీల బియ్యంను ముత్తయిదువులచే ఒక్కో గింజ వంతున ప్రోగుచేయించి స్వామివారికి లింగోద్భవకాలంలో అన్నాభిషేకం చేస్తుంటామని శివకుమార్‌శర్మ పేర్కొన్నారు. శివరాత్రినాడు కళ్యాణోత్సవం, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటామని ఆయన వివరించారు. ఈదపా ఈనెల 26వ తేదీన శివరాత్రి పర్వదినం కాగా ఆలయాన్ని ఆకర్షణీయంగా అలంకరించి భక్తులందరికీ కళ్యాణోత్సవం తిలకించేలా, అందరికీ స్వామి, అమ్మవార్ల దర్శనం లభించేలా ఏర్పాట్లు గావిచేందుకు భక్తమండలి ప్రతినిధులు, అర్చకులు సన్నాహాల్లో ఉన్నారు. ఆరోజు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లలో ఉన్నారు. శివరాత్రినాడు ఒక్కో కార్యక్రమానికి ఒక్కో దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించనున్నారు.



# బీజేపీకి ఆదరణ పెరుగుతుంది

## నూతన మండలకమిటీ సమావేశం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామంలో భారతీయ జనతా పార్టీ చేవూరు వెంకట్రావు నివాసం వద్ద నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు శ్రీపా రెడ్డి వంశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పి.సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దువ్వూరు రాధా కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి దువ్వూరు పరుశురాం, సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు, చిరమణ జనార్దన్ రెడ్డి విచ్చేశారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ దేశమంత కాషాయమైందని, సూపరిపాలన అందిస్తున్న బీజేపీ పార్టీకి ఆదరణ పెరుగుతుందని ఇందుకూరుపేట మండలంలో లోతుగా నూతనంగా ఎన్నికైన సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేస్తూ. మండలంలోని భారత జనతా పార్టీ గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కైలాసం శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. మండల నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తకు ఎలాంటి ఇబ్బంది వచ్చినప్రజా సమస్యలపై ప్రతి సోమవారం కార్యక్రమం ద్వారా అందరికీ అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఆ సమస్యలపై ఆ శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ గాంధీ, సతీష్‌రెడ్డి, ఎన్.శివప్రసాద్, వి.ప్రసాద్, డి.రాంమోహన్‌రెడ్డి, కె.అవినాష్‌రెడ్డి, ఎన్.శ్రీనివాసులు, మాధవి, ఎం.లక్ష్మమ్మ, జి.పరందామయ్య, కె.మొగలయ్య, పి.లలితమ్మ, సి.సుదీప్‌రెడ్డి, సిహెచ్ కోటేశ్వరమ్మ, బి.శ్రీనివాసులు, జి.సుజాత, శరత్ రామలింగయ్య స్వామి, జి.రఘురాంరెడ్డి, ఎస్.వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనీ స్కాం నిర్వాహకులను కఠినంగా శిక్షించాలి

## వామపక్ష నాయకులు డిమాండ్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి అనంతార్ధ అసోసియేషన్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన భాదితులను న్యాయం చేయాలని కావలి పట్టణ వామ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. అదివారం కావలి సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు సమావేశమయ్యారు. మనీ స్కాంలో నష్టపోయిన భాదితులను వామపక్ష పార్టీల నాయకులు ఆదివారం విచారించారు. వారికి అండగా ఉంటామని భాదితులకు భరోసా ఇచ్చారు. మనీ స్కాంలో ఏజెంట్లుగా ఉండి, మనీ స్కాంకు అండగా నిలిచిన ప్రభుత్వ అదికారులు, పోలీసు అదికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మనీ స్కాంపై సమగ్ర విచారణ జరిపించి, నిర్వాహకులను ఏజెంట్లను కఠినంగా శిక్షించాలన్నారు. మనీ స్కాంలో చిన్న స్థాయి వారిపై చర్యలు తీసుకొని పైస్థాయి అధికారులను రక్షించే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. మనీ స్కాంలో చట్టాన్ని రక్షించి భాధి తులను కాపాడాల్సిన ప్రభుత్వ అదికారులు, పోలీసు ఉండటంచూస్తే 'కంచే చేను మేసే చందం'గా ఉందని వామపక్ష పార్టీలు అవేదన వ్యక్తం చేశారు. 2024 అగస్ధులో మనీ స్కాం గురించి పత్రికా ప్రకటన వచ్చిన క్షుద పోలీసు దృష్టి సారించలేద న్నారు. కోట్లది ర్లుపాయిలు ప్రజల నుంచి దండుకున్నారని వామపక్ష పార్టీలు అబిప్రాయపడ్డాయి. నేరాన్ని అరికట్టాల్సిన పోలీసులు ఏజెంట్లుగా ఉండటంవల్లన కూడా ప్రజలు మరింతగా నష్టపపోవటానికి కారణమయిందన్నారు. అనేక రాష్ట్రంల్లో ఈ తరహా నేరాలకు పాల్పడిన వ్యక్తికి కావలిలో పోలీసు అదికారులు కొమ్ము కాయటం అత్యంత విచారకరమన్నారు. విచారణ పేరుతో కాలయాపన చేయటం పోలీసులు పాత్రదారులుగా ఉండటం వల్లన భాదితులకు న్యాయం జరుగుతుందనే అశ సన్నగిల్లుతుందనే అభిప్రాయం ప్రజల్లో నెలకొన్నవుందన్నారు. తక్షణమే ఈ స్కాం నిజనిజాలు ప్రజలకు తెలియాజేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించి స్కాంలో అన్ని స్థాయి పోలీసులపై చర్యలు తీసుకుని, ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం సడలకుండ చేయాలని కోరారు. ఒక నాడు హిమ్ నుండి నేటి అనంతార్ధ మనీస్కాం వరకు ప్రజలు నమ్మి కోట్లాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. అన్‌లైన్ ట్రెడింగ్, షేర్లు, కాటన్, బెట్టింగ్, వంటి జ్యుదాల్లో ప్రజలు నష్టపోతున్నారన్నారు. ఇటువంటి మోసాలు, జూదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోకుండ ఇటు వంటివి తమదృష్టికి వచ్చినప్పుడు పోలీసు దృష్టికి తీసుకోవాలన్నారు. మనీ స్కాంలో భాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా వుంటామని, వామపక్ష పార్టీలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, కె.నాగరాజు, దమ్ము దర్గాబాబు సీపీఐఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సీపీఐఎంఎల్ నాయకులు లక్ష్మిరెడ్డి, కరవది బాస్కర్, మల్లె అంకయ్య, చిట్టి బాబు, చేవూరి కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన పట్టాభి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని వివాహ రిసెప్షన్‌కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి ఆదివారం వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నగర డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని సీఎం లోకేష్ బాబు, సీఎం లోకేష్ బాబు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబును ఘనంగా సత్కరించారు.



## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలోఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలోఆదివారం సర్వమత ప్రార్ధన జరిగాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పోనక. కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము, నూలుమాల సమర్పించారు. ఈ సందర్భంగా మంజుల స్కూల్ విద్యార్థులకు పోనక. కనకమ్మ యొక్క జీవిత విశేషాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతల వధూదరులను ఆశీర్వధించిన ప్రసన్న



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం, సల్మాన్ పురం గ్రామంలో సన్నపురెడ్డి మల్లేశ్వర్‌రెడ్డి కుమారుడు మహేష్‌రెడ్డి, అపర్ణరెడ్డిల కళ్యాణ మహొత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధినల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానికులు, పలువురు వధూవరులను ఆశీర్వదించారు.

## మాలేపాటిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్

**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్టులో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వివాహ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖ, ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిసి కరచాలనం చేయడం, అనంతరం మంత్రి లోకేష్ సుబ్బన్న రా.. అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఆలింగనం చేయడం అక్కడ ప్రజల్లో ఆయన అభిమానులు ఆ దృశ్యాన్ని చూసి ఆనందం వ్యక్తపరిచారు.

## రైతులకు ప్రయోజనం చేకూరేలా స్టాల్స్ ప్రదర్శన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కిసాన్ మేళా కార్యక్రమంలో రైతులకు ప్రయోజనం ఇచ్చే విధంగా అదాని ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల రైతు ఉత్పత్తులను అక్కడ ప్రదర్శించామని కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ తెలిపింది. ఆదివారం ఈ విషయాన్ని మీడియాకు తెలియజేశారు. రైతు ఉత్పత్తి దారు సంస్థ యొక్క ప్రాముఖ్యతను ప్రయోజనాలను కరపత్రాలు ద్వారా వివరించినట్లు తెలియజేశారు. వేప ద్రావణం, వర్మీ కంపోస్టు, పశువుల మిశ్రమ దాన, వేరుశనగ కేకులు, సుగంధ ద్రవ్యాలు, పచ్చిమిర్చి, సహజ వ్యవసాయ విధానాన్ని అనుసరించి ఉత్పత్తి చేసిన సేంద్రియ ఇన్ ఫుట్‌లు కరపత్రాలను స్టాల్స్‌లో ఉంచినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లు కంపెనీ బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై వామపక్షాల సదస్సు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు-సవాళ్లు అనే అంశంపై డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 'సదస్సు'ను వామపక్షాలు నిర్వహించాయి. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వామపక్షాల నాయకులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశ సంపద, వనరులు, వికసిత్ భారత్ అంటే ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు దోచి పెట్టడమేనా అని ప్రశ్నించారు. కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలు వీడకపోతే వికసిత్ భారత్ కాదు-చీకటి భారత్ అవుతుంది అని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్య, వైద్యం, ఆహార సబ్సిడీ, వ్యవసాయం, ధరల స్థిరీకరణకు భారీగా బడ్జెట్‌లో కోత విధించారు అని,పేదరికం, నిరుద్యోగం, ఆహార కొరత, రైతుల ఆత్మహత్యల లాంటి సమస్యల పరిష్కారంకు అవసరమైన కేటాయింపులు బడ్జెట్‌లో లేవు అని తెలిపారు. పేదరికం నిరుద్యోగం వల్ల అమెరికా వెళ్లిన భారత పౌరులను సంకెళ్లతో మన దేశానికి పంపితే ప్రశ్నించే ధైర్యం లేక మోడీ మౌనం వహించడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రత్యేక హెూదా లేదు, విభజన చట్టానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు లేవు, 50 లక్షల కోట్ల బడ్జెట్‌లో ప్రజల కొరకు కేటాయించిన వాటా 10శాతం కూడా లేకపోవడం విచారకరం అన్నారు. కార్పొరేట్లకు రాయితీలు కల్పించడంలోనే బీజేపీ పాలకులు దృష్టి పెట్టారు అని వారి విధానాల వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమి లేదు అన్నారు. ప్రజా సంక్షేమం, ఉపాధి కల్పన, విద్య, వైద్యం, వ్యవసాయం, ఆహారం సబ్సిడీలపై కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. వామపక్షాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులు ఆందోళనలు నిర్వహిస్తున్నామని, ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. మాదాల వెంకటేశ్వర్లు సభకు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీపీఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ నాయకులు రాంబాబు, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు నర్సింహులు, సీపీఐ నాయకులు మాలకొండయ్యలు మాట్లాడారు.

# వరి పంటకు మద్దతు ధర ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** రైతులుఆరుగాలం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వడంలో కనీసం మద్దతు ధర ఇవ్వడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని రైతు సంఘం జలదంకి మండల అధ్యక్షులు రావి మాలాద్రి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జలదంకి మండల అధ్యక్షులు రావి మాలాద్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు ప్రారంభమయ్యాయి అన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకంకు పుట్టి రూ.19,720 రూపాయలకు, సాధారణ రకం పుట్టి రూ.19,500గా ప్రకటించిందన్నారు. ఇది స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు లోబడి లేదని గిట్టుబాటు ధర దేవుడు ఎరుగు కనీస మద్దతు ధర ఇవ్వడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఈ ఏడాది వాతావరణం పరిస్థితిలో అనుకూలించక దిగుబడి బాగా తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అయితే ప్రభుత్వం మద్దతు ధరను చాలా తగ్గించడం దారుణం అన్నారు పుట్టికి కనీసం మద్దతు ధర 30వేలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే పుట్టికి రూ.3వేలు తగ్గించి రైతుల నుండి వ్యాపారులు దళారులు కుమ్మక్కై కొనుగోలు చేస్తున్నారు. వరి కోతలు ఇంకా ముమ్మరం అయితే ధరలు వారు ఇంకా తగ్గించి కొనుగోలు చేసే పరిస్థితి ఉంది మిల్లర్లు, అవినీతి అధికారులు, కొనుగోలు సెంటర్లోని సిబ్బంది, ఏకమై గత పది ఏళ్ల నుండి చేస్తున్న దోపిడి తెలిసిందే మండలంలో పంచాయతీలో కొనుగోల సెంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు ప్రస్తుతం ఉన్న మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే మిల్లర్ల ఆగడాలను అరికట్టాలని కొనుగోలు కేంద్రాల్లో చాలునన్ని గోతాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు బకాయి ఉన్న ట్రాన్స్పోర్ట్ ఖర్చులను, గోతాల బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఏ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టారో వాటిని మండల కేంద్రంలో ప్రకటించాలన్నారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు బోనస్‌గా రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు అండగా ధాన్యానికి మద్దతు ధర సాధించుకునేందుకు ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నెల్లూరు ఏబీఎం గ్రౌండ్ నుండి కలెక్టరేట్ ఆఫీస్ వరకు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో జలదంకి మండలంలోని రైతులు,కౌలు రైతులు, కార్మికులు, భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ గడ్డం మాల్యాద్రి రెడ్డి, వ్యవసాయ సంఘ కార్మికులు అధ్యక్షులు నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

# మన్నేటి ఆధ్వర్యంలో పలువురికి ఆర్థికసాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రమాదాలకు గురై మంచానికే పరిమితమైన, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మన ఫౌండేషన్ అదినేత మన్నేటి వెంకటరెడ్డి మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి దేవండ్ల రమణయ్య ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో రూ.10వేలు, గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారికి, దివ్యాంగునికి కుటుంబ అవసరాల నిమిత్తం రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలను ఆదుకోవడంతో గ్రామాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు. ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ కార్యదర్శుల సంఘం సమావేశం

- నూతన కార్యవర్గం ఎన్నిక




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆదివారం నెల్లూరు రూరల్ ఎంపీడీఓ కార్యాలయము నందు జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం సమావేశం నిర్వహించారు. సదరు సమావేశంకు జిల్లాలోని అందరూ పంచాయితీ కార్యదర్శుల ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. అనంతరం సమావేశం నందు ప్రస్తుతం జిల్లాలో పంచాయితీ కార్యదర్శులు విధినిర్వహణలో ఎదుర్కోనచున్న సమస్యలను చర్చించారు. అదేవిధంగా పంచాయితీరాజ్ వ్యవస్థలో జరుగుచున్న మార్పులు, అందులో పంచాయితీ కార్యదర్శుల భధ్యతలపై చర్చించి పలు సమస్యలపై రాష్ట్ర కార్యవర్గానికి నివేదించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు జి.శ్రీధర్, జనరల్ సెక్రటరీ షైక్.ముషిదర్, ఉపాధ్యక్షులు జి.పద్మజ, కోశాధికారి డి.దుర్గా దొరబాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజయ్ కృష్ణ, జిల్లాలో ఉన్న అందరూ పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన పట్టాభి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లో గల అనిల్ గార్డెన్స్ నందు జరిగిన కొడవలూరు తహసిల్దార్ స్ఫూర్తిరెడ్డి వివాహ కార్యక్రమానికి ఆదివారం రాష్ట్ర పౌర సరఫరాల డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఏప్రిల్ 14వ తేదీన నెల్లూరులో వర్గీకరణ భేరీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేసి సమాజంలో ఇప్పటికీ అన్ని విధాలా వెనుక బడిన యానాదులకు న్యాయం చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసీ పెంచలయ్య ప్రభుత్వాన్ని కోరారు. నెల్లూరు లోని గిరిజన భవన్ లో యానాదుల సంక్షేమ సంఘం, యానాది గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలో అన్ని జిల్లాల నాయకులు హాజరై యానాదుల సమస్యల పై చర్చించి క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా చేయడమైనది. ఎస్టి వర్గీకరణ కోసం ఏప్రిల్ 14వ తేదీ నెల్లూరు లో ఎస్టి వర్గీకరణ భేరీ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సామాజిక న్యాయం దిశగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో నాయకులు కెసి పెంచలయ్య, చేవూరు సుబ్బారావు, చలంచర్ల పెదబ్రహ్మయ్య, చెంబేటి ఉష, రాపూరు కృష్ణయ్య, తలపల చెంచు మల్లికార్జున, తలపల చంద్రమౌళి పాల్గొన్నారు.



# నేడు తిరుపతికి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జెసి శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేడు తిరుపతి పట్టణం నందు టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ 2025 కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వం ఉండరాదని అధికారులను జెసి శుభం బన్సల్, ఎస్పి హర్ష వర్ధన్ రాజు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం రాత్రి ఎఎస్ఎల్ లో భాగంగా ముందస్తు భద్రత ఏర్పాట్లపై రేణిగుంట విమానాశ్రయం నందు ఎఎస్ఎల్ లో భాగంగా సమీక్షించిన ఎస్పీ, జెసి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అందరూ అధికారులు అప్రమత్తంగా నిర్వహించాలి అని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధు నాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధు లు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బం దీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున బం దోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించేది లేదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జెసి, ఎస్పీ సిఎం సద స్సులో పాల్గొనే ఆశా కన్వెన్షన్ సెంటర్ ప్రాంతాలను పరిశీలించి అధి కారులకు పలు సూచనలు చేశారు. కన్వెన్షన్ సెంటర్ నందు తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ హేమంత్, ఏఎస్పీ లు శ్రీనివాస రావు, రవి మనోహారాచారి, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు పది లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆదివారం పంపిణీ చేశారు. 1.చెంచు హర్షిని 33,319 .2. ముసునూరు విజయ్ కుమార్ 2,00,000.3. సాయి కుమార్ 2. 56,116 4. ఘట్టమనేని కుమార్ నాయుడు 58,471. 5. జగదాభి నాగరాజు 36,976.6. కె మురళి 1,63,395.7. షాక్ అబ్దుల్ హఫీజ్ 55,250.8. టీ రామచంద్రయ్య 2,53,109 చెక్కులు అందించడం జరిగింది.



## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి మహా కుంభాభిషేకం

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువ మంగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి దేవాలయం లో మహా కుంభాభిషేక మహోత్సవం శనివారం, ఆదివారం, సోవ వారం వరకు శ్రీకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక నిర్వహిస్తారు అని దిగువ మంగుంట గ్రామస్తులు తెలిపారు ఈ మహా కుంభాభిషేక మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామస్తులు మహా కుంభాభిషేకంలో పాల్గొనాలని గ్రామస్తులు తెలిపారు ప్రతిరోజూ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయం నందు ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాట్లు చేశారని గ్రామస్తులు తెలిపారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన మైనారిటీ పెద్దలు, మసీద్ ఇమామ్‌లు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరుకు చెం దిన పలువురు మైనారిటీ పెద్దలు, మసీద్ ఇమా ములు పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని ఆదివారం సాయంత్రం ఘనంగా సన్మా నించారు. పలమనేరు పట్టణ, మండల ఖాజీగా ముఫ్తి షేక్ అబ్దుల్లాను నియమించినందుకు గాను స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన కలి సి ధన్యవాదాలు తెలియజేశారు. మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు అన్ని అంశాల్లో అండగా నిలుస్తామని ఈ సందర్భంగా వారు ఆయనకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ లు జుబేర్ అహ్మద్, సయ్యద్ అహ్మద్, అబ్దుల్ రహీంలతో పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, డాక్టర్ ఖలీల్, జుబేర్ షరీఫ్, జావీద్, ఫైజుల్లా, షఖీల్, అశ్రఫ్, టిడిపి నాయకులు కుట్టి, గిరి, నాగరాజు తదితరులు ఉన్నారు.



## బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు జయంతి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమ గాని పల్లి సర్కిల వద్ద గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఆదివారం ఉదయం బలిజ సంఘ సభ్యులు అందరూ కలిసి శ్రీకృష్ణదేవరాయల555 జయంతి సందర్భంగా కృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అలాగే పట్టణంలోని ముడెప్ప సర్కిల్ వద్ద శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలవేసి పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో నానబాల గణేష్, పూల త్యాగ రాజు, మధుసూదన్ రాయల్ ,ప్రకాష్, రమణ, నరేంద్ర గంగాధర్, రమణ, నరేష్ కుమార్, మోహన, ఆనంద్, యుగంధర్ పూల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి దర్శనాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

**– సురుటుపల్లి ఆలయ కార్యనిర్వహణ అధికారి లత**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకలలో స్వామి వారి దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తామని ఆలయ కార్య నిర్వహణఅధికారి లత స్పష్ట చేశారు.ఆదివారం సురుటుపల్లి ఆలయ ఈఓ కార్యాలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు, దర్శనాలు, తీసుకున్న చర్యలపై ఆమె మీడియా సమావేశంలో వివరించారు. ఆలయంలో ఫిబ్రవరి 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతుందన్నారు. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. అయితే ఈసారి ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించేది లేదన్నారు అదే సమయంలో సామాన్య భక్తులు సులువుగా దర్శించుకోవడానికి సర్వదర్శనానికి సంబంధించి రెండు అదనపు క్యూలైన్లను ఏర్పాటు చేశామన్నారు. దీంతోపాటు 50 రూపాయలు, వంద రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ఉంటుందన్నారు.అలాగే శివరాత్రి మహెూత్సవంలో ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు మాత్రమే విఐపి దర్శనానికి అనుమతి ఇస్తామన్నారు.క్యూలైన్లలో భక్తులకు అవసరమైన తాగునీటిని సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఆలయ విద్యుత్ దీపాలంకరణ కోసం ఐదు లక్షలు,పుష్పాలంకరణ కోసం 9 లక్షల అరవై ఒక్క వేల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ధ్వజస్తంభం, బలిపీఠం, నందిమండపం పుష్పాలంకరణ ప్రత్యేకంగా నిలుస్తుంది అన్నారు. అలాగే రెండు లక్షల రూపాయలతో ఆలయానికి వివిధ వర్ణాలతో రంగులు వేశారు. దీంతోపాటు దేవాలయ మంగళ వాయిద్య సిబ్బందితోపాటు అదనంగా ఏడు మంది వాయిదా కళాకారులను రపిస్తున్నట్టు ఆమె చెప్పారు.అలాగే మహాశివరాత్రి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో రావడం వల్ల ఇప్పుడున్న మరుగుదొడ్లతోపాటు ఆదనంగా మరో ఐదు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇదే కాకుండా ఆలయ ప్రాంగణాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్లను ఏర్పాటు అవుతుందన్నారు. అంతరాలయ దర్శనాలు నిలిపి వేయడం వల్ల ధ్వజస్తంభం వద్ద ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి అక్కడే కొబ్బరికాయలు కొట్టడానికి భక్తులకు సౌకర్యం కల్పిస్తామన్నారు.ఆలయంలో శివరాత్రి సందర్భంగా నాలుగు కాలాల పూజలు,ఉత్సవ మూర్తుల ఊరేగింపు,స్వామివార్లకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఇప్పుడున్న ఆలయ అర్చకులతో పాటు మరో 9 మందిని తాత్కాలికంగ రప్పిస్తున్నట్టు ఆమె వివరించారు.



**శివరాత్రి వేడుకల్లో అన్నదానాలు, ప్రసాదం, మజ్జిగ పంపిణీ:** ఆలయా నికి వచ్చే భక్తులకు అన్నదానం,ప్రసాద వినియోగం,మజ్జిగ పంపిణీ జరుగుతుందన్నారు.పలువురు దాతలు,శివ భక్తులు మూడు పూటలు అన్న ప్రసాదాలను పంపిణీ చేస్తాయన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వేదిక,క్యూలైన్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసామన్నారు.

**సీసీ కెమెరాలు నిఘా నీడలో మహాశివరాత్రి వేడుకలు:** మహాశివరాత్రి పురస్కరించుకుని 26 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. ఇది కాకుండా పార్కింగ్ స్థలంలో మరో మూడు సిసి కెమెరాలు ఏర్పాటు అయిందన్నారు.దీంతోపాటు భక్తులు సజావుగా స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్లను పర్యవేక్షించడానికి పోలీసులతోపాటు శ్రీసిటీ సెక్యూరిటీ 40 మంది,స్వచ్ఛంద వాలంటీర్లు మరో 30 మందిని నియమించామన్నారు. భద్రతాపరంగా ఎలాంటి రాజీ లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు ఆమె చెప్పారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** మహాశివరాత్రిని పురస్కరించుకొని ఫిబ్రవరి 26వ తేదీన ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా హరికథా కాలక్షేపం,పండరి భజనలు,కోలాటాలు,భరతనాట్యం తదితర కార్యక్రమాలతో పాటు చెన్నై జంబో వారి పాట కచేరి కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. దీనికోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదిక ఏర్పాటు చేశా మన్నారు. మహాశివరాత్రి మహెూత్సవాల విజయవంతనికి అందరూ సహకరించాలి. మహాశివరాత్రి మహెూత్సవాల విజయవంతానికి అందరూ సహకరించాలని ఆలయ ఈవో లత కోరారు. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం అందించి 11 రోజులు పాటు కొనసాగనున్న శివరాత్రి వేడుకలను జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.






# మృతుల కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి


**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలం సరమట్లపల్లె గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద మృతుల కుటుంబీకులను పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి ఆదివారం సాయంత్రం పరామర్శిం చారు. పెద్దపంజాణి మండలం శివాడి గ్రామానికి చెందిన ప్రదీప్(30) గంగవరం మండలం నాలుగు రోడ్ల నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తూండగా, హిమాచల్ ప్రదేశ్ కు చెందిన ఉమేష్ గురుంగ్ (30) తన బావమరిది అరుణ్ గురుంగ్ తో కలసి పుంగనూరు నుంచి ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తూ సరమట్లపల్లి గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ప్రదీప్, ఉమేష్ గురుంగ్‌లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. అరుణ్ గురుంగ్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు సమాచారంతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రమాద బాధితులను తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబీకులను ఆయన పరామర్శించారు. ఆయనతోపాటు స్థానిక టిడిపి నేతలు ఆసుపత్రి నాగరాజ్, ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి యువత, మహిళలు చేరికలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆనం విజయ కుమార్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్‌గా వచ్చిన తరువాత నెల్లూరు రూరల్ నాయకుల్లో కార్యకర్తల్లో ఒక నమ్మకం వచ్చింది. అదేవిధంగా రూరల్ ప్రజల్లో ఒక ధైర్యం నింపి ప్రతి ఒక్కరికి కొండంత అండగా ఉంటూ కార్య కర్తలకి నాయకులకి నేను మీకు అండగా ఉన్నా నని భరోసా కల్పించారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డి నివాసం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గం 26వ డివిజన్ యువ నాయకులు యనమంద్ర విష్ణు వర్ధన్ ఆధ్వర్యంలో యువత, మహిళలు వైసీపీ లోకి చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆది వారం వైసీపీ పార్టీలో చేరుతున్న అందరికి ఆప్యా యంగా కండువా కప్పి నెల్లూరు రూరల్ వైసీపీ పార్టీలోకి సాధరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీని వాసరావు (ఆర్ఎస్ఆర్), 26వ డివిజన్ ముఖ్య నాయకులు కనగట్ల మోహన్ ముదిరాజు, విడవ లూరు బాబు రావు, నెల్లూరు జిల్లా స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షుడు ఆశ్రిత్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షుడు రోహిత్, షేక్ మజురుల్లా, ఏలూరు మని, బి.అనిల్, కె.బాలాజీ, సామ్రాజ్యం, వై.శైలజ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన పలువురు నాయకులు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడు వివాహ రిసెప్షన్ వేడుక విజయవంతంగా ముగిసింది. వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజకీయ, సామాజిక, సినీ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకలో తెలుగు దేశం జాతీయ కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, కొత్త జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై వధూవరులకు శు భాకాంక్షలు తెలిపారు. వేడుక సందర్భంగా సాంప్రదాయ శైలిలో నిర్వహించిన ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి.

**స్వతంత్ర ఉద్యమం ఆంధ్ర, ముస్లీం యోధుల..**

# పుస్తకాన్ని ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ రచయిత విశ్వ దయ బాలుర పాఠశాల పూర్వపు విద్యార్థి సయ్యద్‌నజీర్ అహ్మద్ రచించిన భారత స్వతంత్ర ఉద్యమం ఆంధ్ర ముస్లింల చరిత్ర అనే పుస్తకాన్ని ఆదివారం కావలి ఆర్డీఓ కార్యాలయంలో ఉన్న రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవనంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. టీడీపీ సీనియర్ నాయకులు పత్రిక సంపాదకులు షేక్ మస్తాన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి రచయితలతోపాటు ముఖ్యఅతిథులుగా అధ్యాపకులైన అన్నదాతమణి పుస్తక ప్రచురణకర్త నెల్లూరు సీనియర్ జర్నలిస్ట్ రచిత ఈతకోట సుబ్బారావు డాక్టర్ బెజవాడ రవికుమార్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పీఐ జాఫర్‌ఖాన్, చాకలికొండ శారద, ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, రాష్ట్ర మైనారిటీ కార్పొ రేషన్ మాజీ డైరెక్టర్ కిర్మాని తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో సెక్యులరిజం ప్రమాదం ఏర్పడి మతోన్మాద శక్తులు విద్యను బిస్తున్న తరుణంలో నేటితరం యువతకు చరి త్రను పూర్తిగా తెలియజేసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. చరిత్ర రానున్న తరాలకు తెలియజేయకపోతే జాతి నష్టపోతుందని తెలి పారు. స్వతంత్ర పోరాటంలో హిందువులు, ముస్లింలు భుజం భుజం కలిపి పోరాడిన పోరాట స్ఫూర్తిని తెలియజేసే విధంగా ఈ పుస్తకం రచయిత ప్రయత్నించిన చరిత్రకారుడుగా అభివ ర్ణించారు. 25 పుస్తకాలు అధ్యయనం చేసి 25 పుస్తకాలకు పైగా రచించిన నాసిర్ అహ్మద్ ధన్య జీవి అన్నారు. స్వాతంత్ర పోరాటంలో జాతికి ద్రోహం చేసి విప్లవకారుల ఆచూకీ తెలిపి పట్టించి ఆంగ్లేయుల బూట్లు లాగించిన వారిని నేటి దేశ పాలకులు, దేశభక్తులుగా చెప్తున్నారు అని వారి ఆవేదనను వ్యక్తపరిచారు. అలాంటి వారి వల్ల చరిత్ర పరాయికరణ చేయబోతుం దన్నారు. చరిత్రను వక్రీకరించడం జరుగుతుంద న్నారు. నాటి జాతీయ ఉద్యమం అన్ని జాతుల, కుల, మతాల ఐక్యతతోనే ఉవ్వెత్తున లేచిన కెరటమన్నారు. అలాంటప్పుడు రచయిత జాతి యోద్యమం గురించి అప్పటి ఆంధ్ర, ముస్లింల విరోచిత పోరాటాల గురించి చక్కగా వర్ణిస్తూ ఈ పుస్తకాన్ని వ్రాయడం వలన రానున్న యువతకు అవగాహన కల్పించేదిగా ఉందన్నారు. అలాంటి రచయితల పక్కన వేదిక మీద కూర్చోవడం తమ భాగ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు డి.రవి ప్రకాష్, జేవీవీ నాయ కులు షేక్ ఖాదర్బాషా, తోటా వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు తిరివీది ప్రసాద్, అభ్యుదయ వాదులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య



## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**

# ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రంలో ఆదివారం మారెమ్మ సహిత తాళ్ళమ్మ గ్రామ దేవత దేవాలయ జీర్ణోదరణ, నూతన శిలా విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, సాంప్రదాయక ఆచారాలు, బాణాసంచా పేలుళ్ల విశేష పుష్పాలంకరణ, భక్తుల భక్తి నడుమ విగ్రహ ప్రతిష్ట జరిగింది. యాగశాలలో వినాయక పూజ, పుణ్యాహం, కుంభ ఆరాధన, మండపారాధనలు, ఉక్క హెూమం, గర్త పూజ, మీన లగ్న పుష్కరాంశం నందు రత్న న్యాస, యంత్ర ప్రతిష్ట, రుద్ర సంపుటీకరణ హెూమము, ప్రధాన దేవతా గాయత్రి హెూమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, కళ అవాహనాలు, ప్రథమ దర్శనం గోవు, బ్రాహ్మణ కన్య, నవధాన్య హారతి సహిత ప్రధమ దర్శనం, వేదం ఆశీర్వచనం కార్యక్రమాలను వేద బ్రాహ్మణులు నిర్వర్తించారు. అదేవిధంగా వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అంతకుముందు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడు దీప వెంకట్రావులా కుమారుడు విష్ణ రిసెప్షన్ కార్యక్రమం నెల్లూరు జిల్లా వెంకటచలం స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో కొద్ది నిమిషాలు మాట్లాడి జిల్లా రాజకీయల గురించి చర్చించుకున్నారు.